## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం, ఏప్రిల్ 16 2026 పేజీలు: 5


# గ్యాస్ కష్టాలు






- మొరాయిస్తున్న బుకింగ్ సర్వర్లు
- ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధం ఎఫెక్ట్
- గ్రామాలలో గ్యాస్ కోసం ప్రజల బారులు
- గ్యాస్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు,
- ధరలు పెంచిన హోటల్ యజమానులు

ఆర్మూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 15: జిల్లాలోని ఆర్మూర్ డివిజన్ లో గ్యాస్ కష్టాలు క్రమంగా పెరుగుతున్నాయి. గ్యాస్ సమస్య లేదని డీలర్లు అంటున్నప్పటికిని... గ్రామాలలో గ్యాస్ కోసం ప్రజలు విలవిలలాడుతున్నారు. ఇప్పటివరకు వంట కోసం గ్యాస్ సిలిండర్లకు అలవాటు పడిన వినియోగదారులు... ప్రస్తుత మార్కెట్లో గ్యాస్ లభ్యత తగ్గడంతో ఆందోళనకు గురవుతున్నారు. డొమెస్టిక్ సిలిండర్లు వాడుతూ ఇంతకాలం కమర్షియల్ వ్యాపారం చేసిన హోటల్లు, కిచెన్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, ఫంక్షన్ హాల్స్... ఇలా విచ్చలవిడిగా గ్యాస్ వినియోగం పెద్ద మొత్తంలో సాగినప్పటికిని ... ప్రస్తుతం నెలకొన్న గ్యాస్ కొరత తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే కొన్నిచోట్ల చిన్న హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు గ్యాస్ దొరకక మూతపడ్డాయి. మరోవైపు మధ్యస్థాయి హోటల్లు సైతం

## నిప్పుల కొలిమిలా తెలంగాణ

### వడదెబ్బతో నలుగురు మృతి



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 45 డిగ్రీల మార్కును దాటేశాయి. వాతావరణ శాఖ అంచనా ప్రకారం రాబోయే ఐదు రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగి, ఉష్ణోగ్రతలు మరో 2 నుంచి 3 డిగ్రీలు అధికమయ్యే అవకాశం ఉంది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు

## కులాల గుట్టు విప్పిన రేవంత్ సర్కారు

రాష్ట్రంలో మొత్తం బీసీలు 56.33 శాతం ఇందులో ముస్లిం బీసీలు 10.08శాతం ఎస్సీలు 17.43, ఎస్టీలు 10.45, ఓసీలు 15.79 శాతం

ఓసీల్లో జనాభా పరంగా రెడ్లదే అగ్రస్థానం

భూములూ అత్యధికంగా వారి చేతిలోనే

తర్వాతి స్థానాల్లో యాదవ, లంబాడ, ముదిరాజ్, మాదిగ, మున్నూరు కాపు

బీసీల్లో 56 కులాల మధ్య అసమానతలు



# ఎడపల్లిలో ఘనంగా రక్తదాన శిబిరం.

## 65 మంది యువత రక్తదానం

**ఎడపల్లి ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి.**

“రక్తదానం అంటే ప్రాణదానం” అని నేటి యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడగలరని ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామ్ చందర్ పేర్కొన్నారు. ఎడపల్లి గ్రామానికి చెందిన రెడ్ క్రాస్ సొసైటీ ట్రెజరర్ కందునూరి నవీన్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని సరయు ఫంక్షన్ హాల్‌లో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ యువత ఉత్సాహంగా స్పందించి సుమారు 65 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి రక్తం కోల్పోయిన బాధితులకు బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచితంగా రక్తాన్ని అందజేస్తున్నామని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్సా ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ట్రెజరర్ కరిపే రవీందర్, లయన్ జిల్లా ఆర్గనైజర్ సూర్యనారాయణ, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామ్ చందర్, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మాధవిలత గంగారెడ్డి, మెర్సి, బంజ శంకర్, మార లింగేష్ గుప్తా, నార్ల



కాశీనాథ్ గుప్తా, నాయిని లక్ష్మణ్ గౌడ్, బర్దిపూర్ విట్టల్, ఆత్మేలా శ్రీనివాస్, రెడ్ క్రాస్ సిబ్బంది గంగాధర్, సుమలత, జ్ఞానేశ్వర్, నిఖిల్, శేశి తదితరులు పాల్గొన్నారు.

కందునూరి నవీన్ గౌడ్‌కు ఘన సన్మానం

కందునూరి నవీన్ గౌడ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో ఆయనను సర్పంచ్ కందగట్ల రామ్ చందర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్సా ఆంజనేయులు, ట్రెజరర్ కరిపే రవీందర్ తదితరులు సన్మానించారు.

# నిప్పుల కొలిమిలా తెలంగాణ

హెచ్చరిస్తున్నారు.

వడదెబ్బతో విషాదం

తీవ్రమైన వడగాడ్పుల కారణంగా సోమవారం ఒక్కరోజే రాష్ట్రంలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఎండల తీవ్రత దృష్ట్యా వడదెబ్బ బారిన పడి మరణించిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించింది. ఈ సాయం బాధిత కుటుంబాలకు కొంత మేర భరోసానివ్వనుంది.

పరిహారం పొందే విధానం

ప్రభుత్వ పరిహారం పొందాలంటే కొన్ని ముఖ్యమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ఇందులో మృతుని పోస్టుమార్టం నివేదిక, ఎఫ్ఐఆర్ (ఖీ×=) కాపీ, వాతావరణ శాఖ ధృవీకరణ పత్రం తప్పనిసరి. వీటితో పాటు డెత్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ మరియు కుటుంబ సభ్యుల డిక్లరేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు అందజేయాలి. అన్ని పత్రాలు సరిగ్గా ఉంటేనే పరిహారం మంజూరవుతుంది.

# కులాల గుట్టు విప్పిన రేవంత్ సర్కారు

హైదరాబాద్, ఏప్రిల్ 15 : తెలంగాణలో కులాల వివరాలన్నింటినీ రేవంత్ సర్కారు ఎట్టకేలకు బహిర్గతం చేసింది. గతేడాది ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కలను మాత్రమే ప్రభుత్వం వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో.. తెలంగాణ ప్రభుత్వం బుధవారం రాత్రి హడావుడిగా రాష్ట్రంలో ప్రతి కులం, జనాభా ఎంతో స్పష్టంగా తెలిపే సమాచారాన్ని వెల్లడించింది. కులగణనలో సేకరించిన ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ రంగాల్లో ఏ కులం ఏ స్థానంలో ఉందో స్పష్టం చేసే గణాంకాలను ప్రజల ముందు ఉంచింది. స్థూలంగా చూస్తే... రాష్ట్రవ్యాప్తంగా మొత్తం జనాభాలో బీసీలు 56.33 శాతం ఉన్నారు. ఇందులో 10.08 శాతం వెనకబడిన ముస్లింలు ఉన్నారు. ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45, ఓసీలు 15.79 శాతం ఉన్నట్లు తెలిపింది. ఓసీల్లో జనాభా పరంగా రెడ్లదే అగ్రస్థానం. ఓసీల్లో వారు 30.47 శాతం ఉన్నారు. తర్వాతి స్థానంలో ఓసీ ముస్లింలు 11.08 ఉండగా.. వైశ్యులు 9.07 శాతం, కమ్మవారు 6.56 శాతం ఉన్నారు. బ్రాహ్మణులు 5.98 శాతం, వెలమలు 2.56 శాతం ఉన్నారు. కాగా, కులం పేరు వెల్లడించనివారు ఓసీల్లో 21.49 శాతం ఉండటం విశేషం. వీరు మొత్తంగా 12 లక్షల పైచిలుకు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. విద్య, ఉద్యోగాలు, భూములు, ఇళ్లు, కార్లు, ఇలాంటి వాటిలో అగ్రకులాల వారే ముందున్నారు. వీరిలో భూములు అత్యధికంగా రెడ్ల చేతిలో ఉన్నాయి. ఆ తరువాత వరుసగా యాదవ, లంబాడ, ముదిరాజ్, మాదిగ, మున్నూరుకాపులు అత్యధిక భూములు కలిగి ఉన్నారు.

56 ప్రధాన కులాల మధ్య భారీ అసమానతలు..

వెనుకబాటుతనం పరంగా రాష్ట్రంలోని 56 ప్రధాన కులాల మధ్య భారీ అసమానతలు ఉన్నాయి. బీసీల్లోని కొన్ని వర్గాలైతే సామాజికంగా, ఆర్థికంగా ఓసీ వర్గాలతో సమాన స్థాయిలో ఉన్నట్లు వెల్లడించింది. రాష్ట్ర వెనుకబాటుతనం సగటుతో పోల్చితే ఎస్సీ క్రైస్తవులు, కంసాలీలు మెరుగైన స్థాయిలో ఉన్నారు. కాగా, కులాంతర వివాహాలు చేసుకుంటున్నవారు అన్ని కులాల్లోనూ పెరుగుతున్నారు. ఈ వివరాలన్నిటినీ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం విడుదల చేశారు. ప్రజలు ఈ వివరాలను ‘డీఈఎస్ తెలంగాణ డాట్ జీవోవీ డాట్ ఇన్’ నుంచి పొందవచ్చని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయడం అసాధ్యమని గతంలో మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ప్రకటించిందని, తెలంగాణ ప్రభుత్వం చేసి చూపించిన తర్వాత ఇప్పుడు దేశవ్యాప్త కులగణనకు అయిష్టంగానైనా సిద్ధమైందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున.. తెలంగాణ కులగణనపై పార్లమెంటులో చర్చ జరగాలని ఈ వివరాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని మంత్రి పొన్నం తెలిపారు.



# గ్యాస్ కష్టాలు..

మూతపడే విధంగా పరిస్థితి దాపురించింది. మరో వారం రోజులు ఇదే పరిస్థితి ఉంటే మార్కెట్లో హోటల్స్ టిఫిన్ సెంటర్ లు కచ్చితంగా మూతపడతాయని వ్యాపారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా గ్యాస్ కొరతను సాకుగా తీసుకున్న కొందరు వ్యాపారస్తులు ఏకంగా టిఫిన్, భోజనం ధరలను అమాంతంగా పెంచేసి, వినియోగదారుల నుంచి సొమ్ము చేసుకుంటున్నారు.ప్రభుత్వ రంగ సంస్థలైన ఇండియన్ గ్యాస్, భారత్ గ్యాస్, హెచ్ పి గ్యాస్.. తదితర కంపెనీల గ్యాస్ బుకింగ్ పడిపోయాయి. భిన్న రకాల ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ గ్యాస్ బుకింగ్ జరగడం లేదు. గతంలో కంపెనీల టోల్ ఫ్రీ నంబర్లు చూసి కష్టమర్లు కాల్ చేస్తే నిర్ణీత గడువులోగా గ్యాస్ బండలు ఇంటికి చేరేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి తారు మారయింది. యాప్స్ లో గ్యాస్ బుకింగ్ అసలుచివరి సిలిండర్ డెలివరీ అయిన కొన్ని రోజుల తర్వాత రీఫిల్ బుకింగ్ అనుమతించబడుతుంది. అంతేకాకుండా సర్వర్ ద్వారా దరఖాస్తు చేస్తుంటే భిన్న రకాల సమాచారం వస్తున్నది. అనేకరకాల మెసేజ్లు వస్తుండడంతో అసలు గ్యాస్ లభ్యత భవిష్యత్తులో ఉంటుందా అన్న భయం వినియోగ దారుల్లో వ్యక్తం అవుతుంది. అక్రమ వినియోగం చేసే వినియోగదారులను పక్కన పెడితే... నిజాయితీగా డొమెస్టిక్ సిలిండర్లు వాడే కుటుంబాలకు సైతం తాజా మెసేజ్ లు కలవరపెడుతున్నాయి.

# ఫైర్ సేఫ్టీ ఉత్సవాలు

మీ బాల్కొండ ఫైర్ ఆఫీసర్ బి శేఖర్





ప్రజా జ్యోతి,బాల్కొండ

ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు ప్రతి సంవత్సరం నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా ఈ సంవత్సరం సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్, ఫైర్ సేఫ్టీ అవేర్నెస్ సొసైటీ నినాదం తో ముందుకు రావడం జరిగింది. ఫైర్ వారోత్సవాలులో భాగంగా సమయం 10:30 నిమిషాల నుండి 11:30 నిమిషాల మధ్య విలేజ్ మరియు మండలం ముప్కాల్ చౌరస్తానందు కరపత్రాల పంపిణీ, పోస్టల్ అతికించడం, ప్రజలకు దుకాణదారులకు అగ్ని ప్రమాదాల బారిన పడకుండా ఉండడానికి తీసుకొన్న జాగ్రత్తలు వివరించడం జరిగింది. అలాగే అవగాహన కార్యక్రమం నిమిత్తం వాటర్ డెమో నిర్వహించడం జరిగింది,ఇందులో పాల్గొన్న ఫైర్ స్టేషన్ బాల్కొండ సిబ్బంది: బి శేఖర్ ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ టి హరికృష్ణ,లీడింగ్ ఫైర్ ఫైటర్ బి శ్రీనివాస్, డ్రైవర్ ఆపరేటర్ ఎక్స్ ఆర్మీ ఈ రంజిత్ ఫైర్ ఫైటర్,ఎన్ సంకీర్త్ ఫైర్ ఫైటర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బెంచీలు, బెడ్లు పంపిణీ చేసిన సర్పంచ్

రెంజల్, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి ):

రెంజల్ మండలం దూపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థానిక గ్రామ సర్పంచ్ దనూరి నర్సవ్వ గర్భిణీ స్త్రీలను దృష్టిలో పెట్టుకొని వారికీ తన వంతుగా సహాయం చెయ్యాలనే దృడ సంకల్పంతో ప్రభుత్వం అందిస్తున్న గౌరవ వేతనం వెచ్చించి తన వంతు సహకారంలో భాగంగా ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీలకు

బెడ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ దనూరి నర్సవ్వ మాట్లాడుతూ గ్రామంలో గర్భిణీ స్త్రీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ గర్భంలో శిశువు ఎదుగుదల గురించి పండ్లు,ఆకుకూరలు, గుడ్లు, పాలు, ఆహారము తీసుకునే విధంగా సలహా, సూచనలు చేయాలని వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలను సూచించారు. గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం, పప్పు దినుసులు, సమయానికి పంపిణీ చేపట్టాలని గుర్తు చేశారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసూతి అయ్యేవిధంగా అవగాహన కల్పించి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి సురేష్, ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ ఇన్చార్జి రాజ్యలక్ష్మి, అజయ్ యాదవ్, వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, ఆశా కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సదస్సు

## ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా

**రామారెడ్డి ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం కళ్యాణ వేదికలో గురువారం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ నిర్వహించబడుతుందని ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మరియు చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు అనగా రైతు భరోసా,సన్న రకం దాన్యం పండించే రైతులకు 500/- బోనస్,ఇందిరమ్మ ఇల్లు చేయూత పెన్షన్లు నూతన రేషన్ కార్డులు మహాలక్ష్మి పథకం ద్వారా 500/- కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, మహిళా సాధికారతకు బ్యాంకు లింకేజీ రుణాలు, వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ చీరల పంపిణీ, త్వరలో చేపట్టబోయే ప్రీ ప్రైమరీ స్కూల్ నుండి ఇంటర్మీడియట్ వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం అమలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగులకు వాహనాల పంపిణీ ప్రకృతి వ్యవసాయం పంట మార్పిడి మొదలైన విషయాల పట్ల ప్రజా ప్రతినిధులకు, రైతులకు, యువకులకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎన్జీవోలకు అవగాహన కల్పించుటకు మండల స్థాయి కార్యక్రమం నిర్వహించబడును కార్యక్రమానికి గ్రామ, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, మహిళలు, యువకులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు.



## ప్రోటోకాల్ వివాదం...కలెక్టర్ కు సర్పంచ్ పిర్యాదు



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి):

తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ పాటించకుండా ధర్మారెడ్డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేసారని గ్రామ సర్పంచ్ గుల్లపల్లి లక్ష్మి బుధవారం జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు.గ్రామంలోని లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను గ్రామ సర్పంచ్ కు ఆహ్వానించకుండానే కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేసారని, ప్రభుత్వ కార్యక్రమాలకు తనను ఆహ్వానించకుండానే ప్రోటోకాల్ను పాటించకుండా కార్యక్రమాలు నిర్వహించడం పరిపాలనా లోపమని,ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడే విధంగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలోజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిర్యాదు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.ఆమె వెంట ఉప సర్పంచ్ జయరాజ్,గ్రామస్థులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

సదాశివనగర్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండల కేంద్రంలో బుధవారం తహసిల్దార్ కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతుల ప్రక్షాళన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ సత్యనారాయణ. కు వినతి పత్రం అందజేశారు.మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఇబ్బందుల పాలో అవుతున్నారు ఆరుగాలం కష్టపడి పండించిన పంట తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వము రైతు పక్షాన ఉన్నామని ప్రకటిస్తుందే తప్ప రైతులకు పంట చేతికి వచ్చిన సమయంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో జాప్యం చేస్తుందని నాయకుల ఆరోపించారు. ప్రజా పాలన అంటున్న కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసమే కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రావు, పార్టీ అధ్యక్షులు దాకయ్య, నాయకులు భూమయ్య, కొమ్ము సాయిలు, బీరయ్య, బాలరాజు, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై నేడు సమీక్ష

**గాంధారి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)**



ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ) అమలుపై సమీక్షించేందుకు గాంధారి మండల కేంద్రంలో గురువారం కీలక సమావేశం జరగనుంది. ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరుకానున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో రాజేశ్వర్ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, కొత్త సంక్షేమ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు.అభయహస్తం గ్యారంటీల కింద మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పెన్షన్ల అమలుపై ప్రత్యేకంగా సమీక్షించనున్నారు. రైతు భరోసా, రుణమాఫీ వంటి రైతు సంక్షేమ కార్యక్రమాల పురోగతిని పరిశీలించనున్నారు. అలాగే ఆరోగ్యశ్రీ, విద్యా పథకాల అమలుపై ఆయా శాఖల అధికారులతో చర్చలు జరగనున్నాయి.పంచాయతీ రాజ్, రెవెన్యూ, వ్యవసాయం, వైద్యం, విద్యుత్, పోలీస్, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొని పనుల వేగవంతానికి దిశానిర్దేశం చేయనున్నారు.గ్రామ స్థాయి సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాలు, రైతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో కోరారు. ఏప్రిల్ 2న జరిగిన గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికను కూడా సమర్పించనున్నారు.

## గాంధారిలో ఉద్యమ రిజిస్ట్రేషన్‌పై శిక్షణ కార్యక్రమం

**గాంధారి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలో బుధవారం రోజు ఉద్యమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరియు ఎంఎస్ఓబీలు, సీసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ సురేందర్, ఎంపీడీవో రాజేశ్వర్ హాజరై మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ సురేందర్ మాట్లాడుతూ, అన్ని ఎంటర్‌ప్రైజెస్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో కొత్త కొత్త యూనిట్లు, ఎంటర్‌ప్రైజెస్ స్థాపనకు ముందుకు రావాలని, ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణలో ఎంటర్‌ప్రైజ్ స్థాపన, నిర్వహణ, ప్రభుత్వ పథకాల వినియోగంపై వివరణాత్మకంగా సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రసన్న కుమార్‌తో పాటు ఎంఎస్ఓబీలు, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.




## తలమడ్లలో పల్లె దవాఖానాల పరిశీలన




**రాజంపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలం తలమడ్లలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాలను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్ బుధవారం పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర కార్యక్రమ అధికారి డాక్టర్ రాజుతో కలిసి ఆయన దవాఖానాల పరిస్థితిని సమీక్షించారు. త్వరలో జరగనున్న ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా కార్యక్రమ అధికారి పద్మజ, వైద్యులు విజయ మహాలక్ష్మి, సంగీత, మధ్యస్థ స్థాయి ఆరోగ్య సేవా సిబ్బంది, ఆరోగ్య విస్తరణ అధికారి మొహమ్మద్ మంజూర్, పర్యవేక్షకురాలు గంగామణి, గ్రామ సర్పంచ్ లక్ష్మి జగదీష్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ దందా బట్టబయల..రికవరీకి ఆదేశాలు..

**- అర్హత లేకపోయినా సంవత్సరాలుగా ప్రభుత్వ డబ్బు**

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 15. (ప్రజాజ్యోతి)**



పాల్వంచ మండల కేంద్రం ఫరీద్‌పేట్ గ్రామంలో ఆసరా పెన్షన్ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. అర్హత ప్రమాణాలు లేకపోయినా ఒక లబ్ధిదారు సంవత్సరాలుగా పెన్షన్ పొందిన విషయం అధికారుల విచారణలో బయటపడింది.విచారణలో లబ్ధిదారు కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని అధికారులు తేల్చారు.ఈ నేపథ్యంలో జిల్లా గ్రామాభివృద్ధి అధికారుల కార్యాలయం నుంచి అధికారికంగా లేఖ జారీ చేసి,2014 నుండి ఇప్పటివరకు పొందిన పెన్షన్ మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## కామారెడ్డి జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**- 24 కేసులు నమోదు రూ.46,800/- జరిమానా వసూలు**

**- మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురికి జైలు శిక్ష**

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 15. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 24 మందిని కోర్టులో హాజరుపరచగా, మొత్తం రూ.46,800/- జరిమానా వసూలు చేయబడింది.కేసుల తీవ్రతను బట్టి కోర్టు ముగ్గురికి మూడు రోజుల జైలు శిక్ష విధించింది.

మద్యం మత్తులో వాహనాలు నడిపి ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే వారిపై రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,

"మద్యం సేవించి వాహనం నడపడం అనేది ఆత్మహత్యా సదృశ్యమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుంది. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయి. కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి" అని పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.



# ఉషోదయ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థుల ప్రభంజనం అభినందించి ప్రశంసించిన పోలీస్ కమిషనర్..

**ప్రజా జ్యోతి బోధన్. ఏప్రిల్ 15..**

బోధన్ మండల కేంద్రంలో ఉషోదయ ఇంటర్మీడియట్ మహిళా కళాశాల యందు ఎంపీసీ, బైపీసీ , సీఈసీ , ఎంఈసి తదితర కోర్సులలో అత్యుత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు నేడు బోధన్ మండల కేంద్రంలోని డిగ్రీ కాలేజీ యందు సన్మానించి అభినందించిన లిగౌరవనీయులు నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య, ఐపీఎస్.,

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ ఉషోదయ ఇంటర్ మహిళా విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సంపాదించడం ఎంతో అభినందనీయమని మరియు భవిష్యత్తులో అనేక ర్యాంకులు సాధించి కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఎల్లవేళల తల్లిదండ్రులు కన్నటువంటి కలలను నిజం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , తల్లిదండ్రులు కన్నటువంటి కలలు నిజం చేసినప్పుడే మన చదువుకు సార్ధకత అవుతుందని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటినుండి కష్టపడే గుణం ఉన్నప్పుడే త్వరితగతిన భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు స్థిరపడతారని తెలియజేశారు. కావున విద్యార్థులకు చిన్నప్పటి నుంచే కష్టపడేటటువంటి గుణం ఉండాలని అప్పుడే అనుకున్నటువంటి లక్ష్యాన్ని సాధింస్తారని తెలిపారుఅనంతరం రమాకాంత్ ఫంక్షన్ హాల్ యందు కాలేజీ అన్వాల్ డే సెలెబ్రేషన్స్ పాల్గొని అందులో విద్యార్థిని విద్యార్థులతో ట్రాఫిక్ నిబంధనకు సంబంధించినటువంటి ాతీతీఅజవ–ాశ్రీఅజవ ప్రతిజ్ఞ




చేయించడం జరిగిందిఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని , రోడ్డు భద్రతా నియమాలు పాటించినప్పుడే యాక్సిడెంట్లు తగ్గుదల పడతాయని , విద్యార్థులు చెడుమార్గానికి దూరముగా ఉండాలని డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మరియు నేరాల నియంత్రణకు కూడా విద్యార్థి దశ నుండే కృషి చేయాలని తెలియజేశారుఈ సందర్భంగా ఉషోదయ డిగ్రీ కాలేజీ చైర్మన్ ప్రకాష్ మరియు డైరెక్టర్ దుష్యంత్ , బోధన్ ఎసిపి శ్రీ శ్రీనివాస్ , బోధన్ ఎస్.హెచ్.ఓ శ్రీ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమర్ధ విద్య కోసం బడ్జెట్ పాఠశాలల సదస్సు

## బడ్జెట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సదస్సు

**ప్రజా జ్యోతి, బాల్కొండ :**

బాల్కొండలోని భాష్యం పాఠశాలలో జరిగింది.ఈ సదస్సులో బడ్జెట్ స్కూల్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ షఫీ మాట్లాడుతూ మన విద్యాసంస్థల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి,విద్యతో పాటుగా విద్యార్థుల్లో సంస్కారం అలవడే విధంగా వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బృహత్తరమైన, గురుతరమైన బాధ్యత మన పైన ఉందని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలకు అనుగుణంగా తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో మన రాష్ట్రంలో సుమారు 48 లక్షల మంది విద్యార్థులు అంటే 65% వరకు విద్యను అభ్యసిస్తున్నారని, నాణ్యమైన, ఉత్తమ విద్యను అందిస్తున్న ఇటువంటి విద్యాసంస్థల్లో విద్యార్థులు చేరకుండా ఆయా గ్రామ వీడీసీలు అడ్డుకుంటున్నాయని ఇది సరికాదని డాక్టర్ షఫీ అన్నారు.మరియు మన రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో సుమారు రెండు లక్షల మంది వరకు బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని వారికి ఆరోగ్య భీమా వర్తించే విధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ఇలాంటి పాఠశాలలకు ప్రభుత్వం,ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు మరియు తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలని డాక్టర్ షఫీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలో నుండి సుమారు 60 పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఇంకా ఈ విద్యా సదస్సులో జిల్లా అధ్యక్షులు ఛతురస్ర గిరి,ప్రధాన కార్యదర్శి బాలి రవీందర్, కోశాధికారి హరీష్,బాల్కొండ మండలం ప్రయివేట్ స్కూల్ అధ్యక్షులు సత్యనారాయణ, సెక్రటరీ భూస రత్నాకర్,ట్రెసరర్ హజ్ మత్ పాషా,ఎస్ గిరిబాబు, ఆశన్న, చంద్రశేఖర్, నాగేష్, వెంకట్ గౌడ్,రాజేశ్వర్, నవీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో దళిత క్రైస్తవులు అన్యాయం

**-క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాణిక్యాల శ్రీనివాస్**

**-పాల్గొన్న క్రైస్తవ హక్కుల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అశోక్.. రమేష్ జాన్, దళిత సంఘ నేతలు**

, ఆర్మూర్, ఏప్రిల్ 15: దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీలుగా వర్తించరని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం దళితులకు అన్యాయం చేయడమేనని క్రైస్తవ హక్కుల రక్షణ సమితి అష్ట అధ్యక్షుడు డాక్టర్ అశోక్, క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాణిక్యాల శ్రీనివాస్ చెప్పారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సి హోదా రద్దు చేయడం పై సుప్రీంకోర్టు పునఃసమీక్షించాలని కోరారు. మతం వేరు కులం వేరు అని ఈ రెండింటిని వేరువేరుగా చూడాలన్నారు. క్రైస్తవ మతంలోకి మారితే దళితులకు ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టడం వర్తించదని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం వలన అణగారిన దళితులకు అన్యాయం జరిగినట్లని పేర్కొన్నారు. హిందువులలోని ఇతర కులస్తులు క్రైస్తవ మతంలోకి మారిన బీసీలుగానే పరిగణలోకి తీసుకుంటారని చెప్పారు. దళితులు మతం మారితేనే ఎస్సి హోదా పోతుందా అని వారు ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు మత స్వేచ్ఛను, ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని చెప్పారు. దళితులు కాకుండా ఇతరులు క్రైస్తవులుగా మారితే రిజర్వేషన్లు వర్తిస్తున్నాయని చెప్పారు. మతం, కులాలు వేరు కాబట్టి దళిత క్రైస్తవులకు ఎస్సీ చట్టాలను వర్తింపజేయాలన్నారు. సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఇచ్చిన తీర్పును తొలగించాలని ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి బి దేవరాం, ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ మండల చైర్మన్ మూగ ప్రభాకర్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లను తొలగిస్తామనడం సమంజసం కాదన్నారు. అగ్రవర్ణాలకు సైతం రిజర్వేషన్లు అమలు చేస్తూ అణగారిన వారిని రిజర్వేషన్లు తొలగిస్తే సమిష్టిగా ఉండి ఉద్యమిస్తామన్నారు. దళిత క్రైస్తవులపై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం పునః సమీక్షించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆర్మూర్ క్రైస్తవ అసోసియేషన్ మండల అధ్యక్షులు జాన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పాస్టర్ రాజ్ పాల్ దినకర్, పాస్టర్ ప్రకాష్, పాస్టర్ ఆగస్టిన్ పాల్గొన్నారు.




# నేడు గాంధారి లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, అవగాహన కార్యక్రమం

గాంధారి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)



రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమం గురువారం (ఏప్రిల్ 16) గాంధారిలో నిర్వహించనున్నారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ ఎస్. శ్రీనివాస్, సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ మహేందర్ పర్యవేక్షణలో హరాలే ఏసీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం జరగనుందని ఎస్ఐ మహేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గాంధారి మండలం మరియు పరిసర గ్రామాల డ్రైవర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ జాగ్రత్తగా వాహనం నడిపి ప్రమాదాలను నివారించాలని సూచించారు."మీ భద్రత -- మీ కుటుంబ భద్రత" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యం, భద్రతను కాపాడుకోవాలని పోలీసులు పిలుపునిచ్చారు.

# ఆత్మహత్య యత్నం విఫలం...

**-రాజంపేట పోలీసుల సమయస్ఫూర్తితో ప్రాణం నిలుపుదల**

**-దయల్ 100 కాల్‌కు తక్షణ స్పందన**

**- వాటర్ ట్యాంక్‌పై ఉరివేసుకునే ప్రయత్నంలో ఉన్న వ్యక్తి రక్షణ**



**రాజంపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలం బసవన్నపల్లి గ్రామంలో విషాదం తృటిలో తప్పింది. క్షణికావేశంలో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని పోలీసులు సమయస్ఫూర్తితో కాపాడి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన బచ్చన్ గారి నర్సింహులు మద్యం మత్తులో భార్యతో గొడవపడి మనస్తాపానికి గురయ్యాడు. అనంతరం గ్రామంలోని వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి, టవల్‌తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటానని యత్నించాడు. ఈ విషయంపై "దయల్ 100"కు సమాచారం అందగానే నైట్ పెట్రోలింగ్ సిబ్బంది కానిస్టేబుల్ జె. శ్రీనివాస్, హోం గార్డ్ రాజిరెడ్డి తక్షణమే స్పందించారు. కొద్ది నిమిషాల్లోనే ఘటనాస్థలానికి చేరుకున్న వారు ప్రాణాలకు తెగించి వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి, ఉరివేసుకునే ప్రయత్నంలో ఉన్న నర్సింహులను అదుపులోకి తీసుకుని సురక్షితంగా కిందకు దించారు. అనంతరం అతనికి కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమయానికి స్పందించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్, హోం గార్డ్ రాజిరెడ్డిల ధైర్యసాహసాలను జిల్లా ఎస్పీతో పాటు గ్రామస్థులు అభినందించారు. విపత్కర పరిస్థితుల్లో దయల్ 100కు సమాచారం ఇస్తే పోలీసులు వెంటనే స్పందిస్తారని ఈ ఘటన మరోసారి నిరూపించింది" అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# బోధన్ఇస్కాన్ సెంటర్లో ఆధ్యాత్మిక కార్యక్రమం

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్.15..**




నిజాంబాద్ జిల్లా బోధన పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఇస్కాన్ దేవాలయంలో భక్తి ఆధ్యాత్మిక వాతావరణం లో హరే కృష్ణ హరే రామ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఆధ్యాత్మిక శిబిరం విశేష భక్తిశ్రద్ధలతో ఉత్సాహపరితంగా సాగింది ఈ సందర్భంగా ఇస్కాన్ సభ్యులు భగవద్గీత మహత్తును విద్యార్థులు భక్తులకు వివరించారు. భగవద్గీత ఎగ్జామ్స్ పెట్టిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం చేయడం అనంతరం ఫస్ట్ సెకండ్ థర్డ్ ఫోర్త్ వచ్చిన విద్యార్థులకు 1000 రూపాయలు 500 బహుమతి ఇవ్వడం జరిగింది. ఇస్కాన్ సంస్థ తరఫునుంచి ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు ఈ ప్రోగ్రాం కి విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో వచ్చి చాలా ఆనందోత్సవంగా పాల్గొన్నారు

# ఐ కె పీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజా జ్యోతి, ఏర్గట్ల:**

ఏర్గట్ల మండలంలోని తొర్తి, నాగేంద్ర నగర్ గుమ్మిర్యాల్ ర్యాల, గ్రామ ల లో బుధవారం ఐ కే పీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా తొర్తి గ్రామ సర్పంచ్ కౌడ భూమేశ్వర్ మాట్లాడుతూ రైతులు తమ పంటను తప్పనిసరిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎఫ్‌సీఐ కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని సూచించారు. బయట దళారులకు తక్కువ ధరలకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం తూకం, రవాణా సౌకర్యాలు కల్పించాలని . లారీలు సమయానికి అందుబాటులో ఉంచి ధాన్యం తరలింపులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఐ కే పీ సిబ్బంది ని కోరారు . అలాగే రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు త్వరితగతిన జరగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం' ఏ' గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు 2389 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని అన్నారు.రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తద్వారా ప్రభుత్వం అందించే మద్దతు ధరను



పొందాలన్నారు. ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల ఎమ్మార్వో మల్లయ్య రెవెన్యూ సిబ్బంది మహిళా సంఘ సభ్యులు,గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## బోధన్ సబ్ కలెక్టర్ గవర్నమెంట్ ఐటీఐ బోధన్‌లోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించారు.

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 15..**

అడ్వాన్స్ టెక్నాల సెంటర్ ను ఈరోజు తనిఖీ చేశారు బోధన పట్టణంలోని గవర్నమెంట్ ఐటిఐ జరుగుతున్న కార్యక్రమాలు మరియు అడ్మిషన్ ప్రక్రియను సమీక్షించారు.అందిస్తున్న కోర్సులపై వివరాలు తెలుసుకున్నారు:మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ఇండస్ట్రియల్ రోబోటిక్స్ ఱ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్‌బేసిక్ డిజైనర్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్)
అడ్వాన్స్‌డ్ మెషినింగ్ టెక్నీషియన్మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్
అధికారులు తెలియజేసిన వివరాలు:
కనీస అర్హత: పాస్
కోర్సు వ్యవధి: 1 నుండి 2 సంవత్సరాలు
సమీక్షించిన అంశాలు:
సీట్ల లభ్యతమౌలిక వసతులుశిక్షణ సదుపాయాలుయువతకు ఉపాధి అవకాశాలు పెరగడానికి నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు.
అడ్మిషన్ ప్రక్రియపై తెలుసుకున్న అంశాలు:అడ్మిషన్ విధానఅవసరమైన పత్రాలువిద్యార్థుల్లో అవగాహన స్థాయిఅధికారులు తెలిపిన



విషయాలు:ప్రస్తుతం అడ్మిషన్లు కొనసాగుతున్నాయిఅప్రెంటిస్‌షిప్, స్వయం ఉపాధి మరియు ప్రభుత్వ ఱ ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయిఅధునాతన సాంకేతిక విద్యను ప్రోత్సహిస్తున్న సంస్థను అభినందించారు.అధికారులకు ఇచ్చిన సూచనలు:ఎక్కువ మంది విద్యార్థులు చేరేందుకు విస్తృత అవగాహన కల్పించాలివివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల వివరాలను భద్రపరచి భవిష్యత్తులో ట్రాకింగ్ మరియు విశ్లేషణ కోసం నిర్వహించాలి

# ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో ఉద్యమిద్దాం..

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 15..**

గౌతమ్ కుమార్ పిలుపు..యువ మేధావి, ఉస్మానియా అరుణతార , వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జి రెడ్డి 54 వర్ధంతి సందర్భంగా బోధన్ పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ ని నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆర్ గౌతం కుమార్ గారు మాట్లాడుతూ జీనా హై తో మర్నా సికో కథశీ కథం ఫర్ లడ్న సీకో అంటూ నినదిస్తూ ప్రగతిశీల బాబాజాలంతో, విద్యార్థి ఉద్యమాలకు రగిలే జ్వాలగా నిలిచి ,విద్యార్థుల హక్కులకై విద్యా రంగా సమస్యల పరిష్కారానికై ఉద్యమించిన వ్యక్తి అని ,శాస్త్ర విద్యా సాధనకై పోరాడిన యువ మేధావి అని వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు...

ఉస్మానియా యూనివర్సిటీలో కామ్రేడ్ జార్జి రెడ్డిని మతోన్మాద గుండాలు దాడి చేసి హత్య చేసి 54 ఏళ్లు దాటిన నేటికీ ఆయన విద్యార్థులకు గుండెల్లో జీవించే ఉన్నాడని,, ఆయన నిత్యం విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నాడని వారు పేర్కొన్నారు

జార్జ్ ఇచ్చిన స్ఫూర్తితో రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై ,ఆర్థిక అసమానతలపై, పాలకుల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ముఖ్యంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కులాల పేరిట మతాల పేరిట ప్రజలను విభజించి పాలకులు పబ్బం గడుపుకుంటూ,దేశ సంపదను పెట్టుబడిదారులకు అంబానీ ఆదానీలకు అప్పనంగా అప్ప చెప్పే విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దమని



పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రే ఆకాష్ నాయకులు వికాస్ గంగాధర్ సచిన్ మనోజ్ శివాజీ ప్రకాష్ సతీష్ కార్తీక్ సాయి ఐఎఫ్టియు నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు సిరికొండ మండలంలో కలెక్టర్ పర్యటన

సిరికొండ మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశానికి 16/4/2026 నా ఉదయము సమయము 9 గంటలకు కేజీ దాస్ ఫంక్షన్ హాల్ లో కామారెడ్డి రోడ్డు నందు నిర్వహించబడును ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ శ్రీమతి ఇలా త్రిపాఠి గారు మరియు గౌరవ శ్రీ తాహర్బిన్ అమ్దాన్ గారు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలియజేస్తున్నామని మండల స్థాయి

అధికారులు పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు పుర ప్రముఖులు సమాఖ్య అధ్యక్షులు మరియు సభ్యులు హాజరై విజయవంతం చేయగలరని ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి గారు తెలియజేయడం జరిగింది

## ఉప్లూర్ ఎస్సీ కాలనీలో తీరిన నీటి కష్టాలు

**నూతన బోర్ వెల్ ప్రారంభం**



కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ – 15 :
మండలంలోని ఉప్లూర్ గ్రామంలో గత కొంతకాలంగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న రెండు బోర్ బావులు పాడైపోవడం, వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారడంతో స్థానికులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

?ఈ విషయాన్ని గుర్తించిన సర్పంచ్ శైలేందర్ వెంటనే స్పందించి, కాలనీలో నూతనంగా బోర్ వేయించారు. బుధవారం మోటార్ బిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నీటిని విడుదల చేశారు. చాలా కాలంగా పడుతున్న నీటి ఇబ్బందులు తక్షణమే పరిష్కారం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నీటి సమస్యను పరిష్కరించినందుకు సర్పంచ్ శైలేందర్ కు, ఉప సర్పంచ్ తక్కురి శేఖర్ కు మరియు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించిన వార్డ్ మెంబర్ దాసరి రాకేష్ కు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాకేష్, సంతోష్, అజయ్, సాదుల్లా, సురేష్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వన్నెల రాజేశ్వర్, మారుపాక నరేష్, సల్మాన్, ఉబేద్ మరియు సంఘ సభ్యులు బండి ఆంజనేయులు, సదానంద్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సందర్భంగా స్కూల్ కు డిస్క్ బెంచ్ ల వితరణ



సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో గత 14 సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పిస్తున్న ఉపాధ్యాయుడు దువ్వూరి లక్ష్మారెడ్డి గారు ఈనెల 22న పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా గడుకోలు పాఠశాలకు సుమారు 75 వేలు విలువైన డిస్క్ బెంచీలు అందజేశారు ఈ సందర్భంగా నన్ను ఇంతగా ఆదరించిన నడుకూరు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులకు చాలా రుణపడి ఉంటారని నేను ఎప్పుడైనా మీకు అందుబాటులో ఉంటారని విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గెజిటెడ్ హెడ్మాస్టర్ శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ లక్ష్మారెడ్డి సార్ మా స్కూల్ కు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఆయన రిటైర్మెంట్ కావడం చాలా బాధాకరమని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్
లతా శంకర్ గారు ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి గారు వాడు సభ్యులు ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ నాయకులు గ్రామసులు పాల్గొన్నారు

# ఇసుక డంపు సీజ్

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:**

మండలంలోని దోచంద గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన 200 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేసినట్టు తహసిల్దార్ జై మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు దోచంద గ్రామంలోఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి వాగు తీర ప్రాంతం వైపు వెళ్తుండగా అక్రమంగా నిలువ ఉంచిన ఇసుకను గుర్తించి సీజ్ చేసినట్టు వారు తెలిపారు. మండలంలో ఎవరైనా గాని అక్రమసిక రవాణా చేసినట్లయినా ఇసుకను నిల్వ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

